ANN తెలుగు
మహా పత్రిక
మంగళవారం, తిరుపతి | 17-02-2026
WWW.MAHAADAILY.COM




## నిర్మల్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా

**భార్యాభర్తలే చైర్పర్సన్, వైస్ చైర్మన్**

**నిర్మల్ మహా :** నిర్మల్ మున్సిపల్ పాలక వర్గ సభ్యులు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన చైర్ పర్సన్ , వైస్ చైర్మన్ ఎన్నికలో చైర్ పర్సన్ గా 36 వార్డ్ నుండి గెలిచిన అప్పాల కావ్యను వైస్ చైర్మన్ గా 37 వార్డు నుండి గెలిచిన అప్పాల గణేష్ చక్రవర్తిని సభ్యులు ప్రతిపాదించారు. మరెవరూ పోటీ లేకపోవడంతో చైర్ పర్సన్ గా అప్పాల కావ్య వైస్ చైర్మన్ గా అప్పాల గణేష్ చక్రవర్తి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. అయితే వీరిద్దరూ భార్యాభర్తలు కావడం విశేషం .

# కాంగ్రెస్‌దే మున్సిపల్ పీఠం







- కంది శ్రీనివాస రెడ్డి నరేష్ జాదవ్ చాణక్యం
- సెక్యులర్ల మద్దతుతో కైవసం
- మున్సిపల్ చైర్ పర్సన్ గా బండారి అనూష
- వైస్ చైర్మన్ గా మహ్మద్ రోహిత్

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీలు స్వతంత్రుల మద్దతుతో దక్కించుకుంది. సోమవారం పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో అధికారుల సమక్షంలో ముందుగా 49 వార్డుల్లో గెలుపొందిన కౌన్సిలర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ఎన్నిక చేపట్టారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ , ఎంఐఎమ్ తమ చైర్ పర్సన్ అభ్యర్థిగా బండారి అనూష , వైస్ చైర్మన్ అభ్యర్థిగా మహ్మద్ రోహిత్ లపేరిట విప్ జారి చేసింది. అలాగే బీజేపీ చైర్ పర్సన్ అభ్యర్థిగా జోగు శైలజ పేరిట విప్ జారీ చేసింది. వైస్ చైర్మన్ గా లాలా ఓంప్రకాష్ జైస్వాల్ పేరును ప్రతిపాదించి బలపరిచింది. అనంతరం జరిగిన ఓటింగ్ కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులతో చైర్ పర్సన్ అభ్యర్థి బండారి అనూష , వైస్ చైర్మన్ అభ్యర్థి మహ్మద్ రోహిత్ కు కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 5, ఎమ్ఐమ్6 స్వతంత్రులు 5గురు చేతులెత్తి ఓటేసారు.49 వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ప్రకాష్ గైర్హాజరయ్యారు.మొత్తం 27 మంది కౌన్సిల్ సభ్యులు ఓటేయడంతో చైర్ పర్సన్ గా బండారి అనూష , వైస్ చైర్మన్ గా మహ్మద్ రోహిత్ ఎన్నికైనట్టు అధికారులు ప్రకటించారు.అనంతరం వారికి ధృవీకరణ పత్రాలు అందచేసారు.అటు బీజేపీ అభ్యర్థులకు 21 ఓట్లు మాత్రమే దక్కడంతో మున్సిపల్ పీఠం అందని ద్రాక్షే అయ్యింది.

## బెల్లంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ హస్తగతం

- బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్‌గా దావా స్వాతి రమేష్
- మున్సిపల్ వైస్ చైర్మన్ గా రాగం శెట్టి సత్యనారాయణ
- ప్రమాణస్వీకారం చేయించిన మున్సిపల్ ప్రత్యేక అధికారి & బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్



**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ హస్తగతమైంది.నాటకీయపరిణామాల మధ్యఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేక వ్యూహారచనతో మున్సిపల్ చైర్మన్ తోపాటు వైస్ చైర్మన్ ల పదవులు కాంగ్రెస్ ఖాతాలోకి చేరిపోయాయి. సోమవారం నాడు బెల్లంపల్లి స్పెషల్ ఆఫీసర్ సబ్ కలెక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని ప్రత్యేక సమావేశం మందిరంలో ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు ఈ ప్రక్రియకు కాంగ్రెస్ పార్టీకి చెందిన 14 మంది వార్డుసభ్యులతో పాటు ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు ఒక బీజేపీ వార్డు మెంబర్ మరియు బెల్లంపల్లి స్థానిక ఎమ్మెల్యే & మున్సిపల్ ఎక్స్ అఫీషియో మెంబర్ గడ్డం వినోద్ సైతం ఓటింగ్ ప్రక్రియలో సోమవారం నాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తొలిత వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పదవికి దావ స్వాతి రమేష్ నిలబడగా హాజరైన 20 మంది సభ్యులతో పాటు వార్డు మెంబర్ ఎక్సాఫీస్ మెంబర్గా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే సైతం చేతులెత్తి తమ మద్దతును ప్రకటించారు దీంతో మున్సిపల్ చైర్మన్ పదవి ఎన్నికైన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మున్సిపల్ ప్రత్యేక అధికారి మనోజ్ వెల్లడించారు అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి రాగం శెట్టి సత్యనారాయణ నిలబడగా ఆయనను సైతం కాంగ్రెస్ పార్టీ సభ్యులతో పాటు ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు బిజెపి వార్డ్ మెంబర్ ఎక్స్అఫీసియో మెఃబర్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ సైతం చేతులు ఎత్తి మద్దతును ప్రకటించారు.దీంతో వైస్ చైర్మన్ పదవి సైతం ఎన్నికైనట్లు మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రకటించారు అనంతరం మున్సిపల్ చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్గా ఎంపికైన అభ్యర్థులతో ప్రమాణ స్వీకార ప్రక్రియను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు 14మంది గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించారు.

## బెల్లంపల్లి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**ప్రమాణస్వీకారం చేసిన వార్డు సభ్యులకు దిశా నిర్దేశం చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**బెల్లంపల్లి ,మహా:** బెల్లంపల్లి మున్సిపల్ పాలకవర్గానికి ఎంపికైన వార్డు సభ్యులతో పాటు మున్సిపల్ చైర్మన్ దావ స్వాతీ రమేష్ ,వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ లకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పట్టణభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశా నిర్దేశం చేశారు .ఈ సందర్భంగా ఆయన వార్డు సభ్యులకు తొలుత శుభాకాంక్షలు తెలిపి వార్డు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకునేందుకు ఎమ్మెల్యే కృషి మరువలేమని కొనియాడుతూ ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన వార్డు సభ్యులతో కూడిన మున్సిపల్ పాలకవర్గం ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

## బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికై కృషి

**బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి & మున్సిపల్ వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ వెల్లడి**



**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి పట్టణం లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులతో అభివృద్ధికి కృషి చేస్తామని బెల్లంపల్లి పట్టణానికి నూతనంగా ఎంపికైన మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ తో పాటు వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ లు సంయుక్తంగా వెల్లడించారు.ఈ సందర్భంగా సోమవారం నాడు మున్సిపల్ ప్రత్యేక సమావేశం మందిరంలో ఎంపికైన అనంతరం వారు మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో పాటు రాష్ట్రప్రభుత్వ సహకారంతో అన్ని విధాల కృషి చేస్తామని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. పట్టణంలో నెలకొన్న అపరిస్కృత సమస్యల పరిష్కారమే తమ లక్ష్యంగా విధులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతున్న దృశ్యా తమ పార్టీని ఆదరించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అదేవిధంగా పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులకల్పనకు, పట్టణ సుందరీకరణకు కృషిచేసి రుణం తీర్చుకుంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.... విజయోత్సవ సంబరాలు... పట్టణంలో ఎంపికైన మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు చైర్పర్సన్ రమేష్ తో పాటు వైస్ చైర్మన్ రాజంపేట సత్యనారాయణ లో గెలుపొందిన తమ తమ వార్డులలో విజయోత్సవ సంబరాలను సోమవారం నాడు నిర్వహించారు ఈ సందర్భంగా వారు బాణసంచా పేల్చి ఆయన వార్డుల్లోని విధులలో తిరుగుతూ ప్రజలకు కలిసి తమ విజయోత్సవ సంబరాల్లో భాగస్వాములని పేర్కొన్నారు .వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారము కోసం అన్ని రకాల కృషి చేస్తామని గెలిపించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు పేర్కొన్నారు. అదేవిధంగా ఆయా వార్డుల నుండి గెలుపొందిన వార్డు సభ్యులు సంబంధితవార్డులలో తమ అనుచర గణంతో విజయోత్సవ సంబరాలను జరుపుకోవడం జరిగింది. ఏడవ వార్డు నుండి గెలుపొందిన దావస్వాతి సంబంధిత వార్డులలో విజయోత్సవ సంబరాలు జరుపుకోగా 18వ వార్డులను గెలుపొందిన రాగంశెట్టి సత్యనారాయణ సంబంధిత వార్డులో విజయోత్సవ సంబరాల్లో భాగంగా ప్రజలను కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. 15వ వార్డు నుండి గెలుపొందిన చింతల వసంత విజయోత్సవ వేడుకలను తన కార్యకర్తలతో జరుపుకోవడం జరిగింది.




## ప్రజా తీర్పును అపహాస్యం చేస్తున్న మంత్రి -బాల్క సుమన్

**క్యాతన్ పల్లి మహా:** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లోబి.ఆర్.ఎస్కు 10సీట్లు, సీ.పి.ఐ కి 4 సీట్లలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించి స్పష్టమైన మెజారిటి తో ఇచ్చిన ప్రజా తీర్పును మంత్రి వివేక్ వెంకటస్వామి, అపహాస్యం చేస్తున్నాడని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుమన్ మండిపడ్డారు..సోమవారం కౌన్సిల్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని అడ్డుకొని రాజ్యాంగాన్ని అబాసు పాలు చేస్తున్న మంత్రి తీరు ను విలేఖరుల సమావేశం లో దుయ్య బట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తమ గెలిచిన కౌన్సిలర్లు చైర్మన్ ను ఏర్పాటు చేసేందు క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయనికి వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకోవడంపై మండిపడ్డారు.మంత్రి దృష్ట సంప్రదాయనికి తెరలేపుతున్నారని అన్నారు.ప్రజల తీర్పును అడ్డుకోవస్తుందం దురదృష్టకరమని,ప్రజలు చూస్తూ ఉరుకోరని హెచ్చరించారు.కాంగ్రెస్ కార్యకర్తలు,పోలీసుల తీరుపై ఉన్నతాధికారులకు బిఆర్ఎస్,సీపీఐ శ్రేణులతో పిర్యాదు చేయనున్నట్లు సుమన్ తెలిపారు. ఆరు నూరైన మాటమిదే ఉంటాంసీత రామయ్య క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్,సీపీఐ పొత్తు ఉండటంతో ప్రజలకు తెలిసిందేనని ఆరు నూరైన సీపీఐ మాటమిదే ఉంటుందని ఏఐటియుసి రాష్ట్ర నాయకులు నిక్కచుగా తేల్చిచెప్పారు.బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నుకునే క్రమంలో సిపిఐ పూర్తి మద్దతు ఇస్తుందని జిల్లా కార్యవర్గ సభ్యులు కలవేని శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,డాక్టర్ రాజా రమేష్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఆవరణలో సంబరాలు



**సెక్యులరిజం గెలిచిందన్న నేతలు**

**ఆదిలాబాద్ మహా :** బీజేపీ మతతత్వ విధానానికి వ్యతిరేకంగా కలిసివచ్చిన పార్టీలు స్వతంత్రులతో కలిసి మున్సిపల్ పీఠాన్ని హస్తగతం చేసుకోవడం ఆనందంగా ఉందని డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రజాసేవాభవన్ ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అబినందనలు చెప్పుకున్నారు.తమతో కలిసి నడిచిన పార్టీలు బీఆర్ఎస్ , ఎంఐఎమ్ స్వతంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ విధానాలకు నిరసనగా వారంతా మద్దతిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్



**కండువా కప్పి స్వాగతించిన సుదర్శన్ రెడ్డి**

**ఆదిలాబాద్, మహా :** ప్రజాస్వామ్యంలో అభివృద్ధి కోసం కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకోవడం సరైనదేనని ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల పార్లమెంటు ఇంచార్జి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు .ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన బండారి అనూష సతీష్ లు సోమవారం నిజామాబాదులోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .వారిని ముందుగా అభినందించి శాలువాలతో సత్కరించారు .అనంతరం కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. తమది సెక్యులర్ పార్టీ అని ఇతర సెక్యులర్ పార్టీల మద్దతుతో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అదిలాబాదులో మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం దక్కించుకోవడం హర్షనీ యమన్నారు . ఇందుకు సహకరించిన కౌన్సిలర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు .అలాగే ఆదిలాబాద్ నేతలందరినీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్, ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, గంద్రత్ సుజాత, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, అశ్విన్ రెడ్డి ,పత్తి ముజ్జు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!

**'ప్రజావాణి'లో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశం..**

**నల్గొండ,మహా:** జిల్లాలో నూతనంగా కొలువుదీరిన స్థానిక సంస్థల పాలకవర్గాలతో అధికారులు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి హైకోర్టు, లోకాయుక్త, ఎస్సీఎస్టీ మరియు మానవ హక్కుల కమిషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులపై కలెక్టర్ సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు వెంటనే స్పందించి కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని కేసులు పరిష్కారమైన వెంటనే ఆ సమాచారాన్ని కలెక్టరేట్‌కు నివేదించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందిరా మహిళా శక్తి మహిళా సంఘాలకు నిర్దేశించిన రుణాల లక్ష్యాన్ని చేరుకునేలా డీఆర్డీఓ, మెప్మా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తున్నందున, కొనసాగుతున్న అభివృద్ధి పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల పరిధిలో ఉన్న ఇళ్లను హౌసింగ్ శాఖకు అప్పగించి, లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు పోటెత్తాయి. మొత్తం 82 వినతులు రాగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 33, ఇతర జిల్లా స్థాయి అధికారులకు 49 ఫిర్యాదులు అందాయి.

## ప్రజాసేవలో నల్గొండ కార్పొరేషన్ చరిత్ర సృష్టించాలి!

- నల్గొండ మున్సిపల్ కార్పొరేటర్లకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపూ..
- మేయర్‌గా బుర్రి చైతన్య రెడ్డి, డిప్యూటీ మేయర్‌గా అశ్రఫ్ అలీ ఏకగ్రీవ ఎన్నిక..
- కలిసికట్టుగా పనిచేస్తే రూ. 100 కోట్ల ప్రత్యేక నిధులు..




**నల్గొండ మహా ప్రతినిధి:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తొలి పాలకవర్గం ప్రజాసేవలో సరికొత్త చరిత్ర సృష్టించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం అనంతరం మంత్రి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే ముఖ్యం. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. అవసరమైతే సమస్యలను నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చని మంత్రి పేర్కొన్నారు. సామాజిక న్యాయం పాటించాలనే ఉద్దేశంతోనే డిప్యూటీ మేయర్ పదవిని మైనార్టీ వర్గానికి కేటాయించామని ఆయన స్పష్టం చేస్తూ.. నల్గొండ పట్టణ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి తన విజన్‌ను వివరించారు.. కార్పొరేటర్లందరూ సమన్వయంతో పనిచేస్తే ముఖ్యమంత్రి ద్వారా తక్షణమే రూ. 100 కోట్ల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.పేదలందరికీ 6 కేజీల సన్నబియ్యం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోంది.తన సొంత నిధులతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లాప్రోస్కోపిక్ యంత్రం సమకూర్చానని, మాన్యం చెల్క ఆసుపత్రి భవనం పూర్తి కావస్తోందని తెలిపారు. బొట్టుగూడ పాఠశాల తరహాలో మరో 4 స్కూళ్లను అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే 1137 కుట్టు మిషన్లను వార్డుల వారీగా పేద మహిళలకు పంపిణీ చేస్తామని ప్రకటించారు.

**ఏకగ్రీవంగా ఎన్నిక..**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా బుర్రి చైతన్య రెడ్డి, డిప్యూటీ మేయర్‌గా అశ్రఫ్ అలీ మొహమ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రత్యేక అధికారి శ్రవణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రక్రియలో కార్పొరేటర్లందరూ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.

**స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతా.. మేయర్ చైతన్య రెడ్డి**

మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన బుర్రి చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచిన మంత్రి కోమటిరెడ్డికి, కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సహకారంతో ఇప్పటికే నడుస్తున్న రూ. 2200 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులను త్వరగా పూర్తి చేసి, నల్గొండను స్మార్ట్ సిటీగా మారుస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. నూతన పాలకవర్గాన్ని మంత్రి మరియు అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు



## చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం!

**వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశం..**

**నల్గొండ మహా:** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలతో పాటు జిల్లా కేంద్రంలోని చెరువులు,కుంటల ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ భూములను జలవనరులను ఆక్రమించిన వారిని గుర్తించి వెంటనే నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సంయుక్త సమీక్షలో ఆయన మాట్లాడారు.చెరువులు, కుంటల్లో ఆక్రమణలను గుర్తించే ప్రక్రియను మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మీ మీ పరిధిలో ఉన్న జలవనరుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించండి. ఎక్కడైనా ఆక్రమణలు జరిగినట్లు గుర్తిస్తే వాటిని ప్రాధాన్యత క్రమంలో నమోదు చేసి వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందజేయాలని స్పష్టం చేశారు. కేవలం ఆక్రమణలనే కాకుండా, చెరువుల్లోకి చేరుతున్న కలుషిత వ్యర్థాల పైనా కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు.చెరువులు కుంటల్లో మురుగునీరు ఇతర వ్యర్థాలు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఎటువంటి ఆక్రమణలు జరగకుండా ఫెన్సింగ్ లేదా ఇతర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి. జలవనరుల పరిరక్షణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు.

## క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద హై డ్రామా

- కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మధ్య ఘర్షణ వాతావరణం
- ప్రమాణ స్వీకారం వాయిదా



**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయం ముందుసోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు హై డ్రామా కొనసాగింది. అధికార కాంగ్రెస్ పార్టీ నేతల అత్యుత్సాహం వల్ల కొత్తగా ఎన్నికైన క్యాతన్ పల్లి కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం వాయిదా పడింది. ఇక్కడ జరిగిన ఎన్నికలలో బీఆర్ఎస్ సీపీఐ కూటమికి 14 సీట్లు రాగా అధికార కాంగ్రెస్ పార్టీకి ఏడు సీట్లలో గెలుపొందారు. ఇక్కడ ఈరోజు బీఆర్ఎస్, సిపిఐ కూటమి కౌన్సిలర్ అభ్యర్థులు ప్రమాణ స్వీకారం చేసి అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎన్నుకోవాల్సి ఉంది. కానీ ఈ ఎన్నికను అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు హైడ్రామా ప్రదర్శించి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణానికి చెన్నూరు మాజీ ఎమ్మెల్యే రావద్దని డిమాండ్ చేస్తూ కార్యాలయం ముందర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అధికార పార్టీ నేతలే ఒకవైపు ఆందోళన కార్యక్రమానికి పూనుకుంటే స్థానిక పోలీసులకు ఏం చేయాలో తోచక అయోమయంలో పడ్డారు. బాల్క సుమన్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ పోలీసులపై తోపులాట చేశారు. మరోవైపు భారత రాష్ట్ర సమితి నేతలు చెన్నూరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ బాబు, మందమర్రి పట్టణ అధ్యక్షులు జంగిలి రవీందర్, ఏరియా టీబీజీకెఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ తదితరులు, కార్యకర్తలు రైల్వే ఫ్లై ఓవర్ దగ్గర నిరసన వ్యక్తం చేస్తూ తమ కౌన్సిలర్లను ప్రమాణ స్వీకారానికి వెళ్లేందుకు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ ధర్నా కార్యక్రమానికి కూర్చున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంగణమంతా పరస్పర ఆరోపణలు, అరుపులతో మార్మోగింది. ఉద్రిక్త ముందుగానే పసిగట్టిన మందమర్రి సిఐ రమేష్ , రామగుండం సిపి అంబార్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి భాస్కర్, బెల్లంపల్లి ఎసిపి విజయ్ కుమార్ లకు సమాచారం అందించారు. దానితో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. అనంతరం మందమర్రి తాసిల్దార్ సతీష్ కుమార్ నేటి ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి కౌన్సిలర్ అభ్యర్థులు నిర్ణీత సమయంలో హాజరు కాలేదు అని పేర్కొంటూ కార్యక్రమాన్ని మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## మూడేళ్లూ రాజకీయం వద్దు.. ప్రగతే ముద్దు!

**నల్గొండ కార్పొరేటర్లకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపు..**



**నల్గొండ, మహా ప్రతినిధి:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లు రాబోయే మూడేళ్ల పాటు రాజకీయాలను పక్కన పెట్టి కేవలం నగరాభివృద్ధిపైనే దృష్టి సారించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. సోమవారం నల్గొండ నగర మేయర్ కార్యాలయంలో జరిగిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మేయర్ ఎన్నిక ఏకగ్రీవం కావడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 48 మంది కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తించాలని స్థానిక సమస్యలను మేయర్ దృష్టికి అవసరమైతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నగరంలో శానిటేషన్ (పారిశుధ్యం) వ్యవస్థపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే పారిశుధ్య పనులను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.నగర అభివృద్ధికి సంబంధించి మంత్రి పలు కీలక అంశాలను వెల్లడించారు.. నల్గొండ నగరానికి రూ. 700 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ప్రకటించారు.గతంలో ఎంపీగా ఉన్న పరిచయాలతో ఢిల్లీ నుంచి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

## మంచిర్యాల జిల్లాలో కొలువుతీరిన మునిసిపల్ పాలన

**మంచిర్యాల, మహా :** కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్/ మున్సిపల్ మేయర్/చైర్మన్, డిప్యూటీ మేయర్/వైస్ చైర్మన్ లను సోమవారం ప్రమాణ స్వీకారం చేపించవలసి ఉంది. అందులో భాగంగా ఆయా మున్సిపాలిటీ కార్యాలయల ప్రాంగణంలో సుందరీకరణ చేశారు. స్థానిక, పాలక, ప్రతిపక్ష ఇతర నేతలను కార్యాలయానికి ఆహ్వానించి ముందుగా ప్రమాణ స్వీకరణ చేశారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులను ఎన్నుకొని వారితో ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ధరణి మధుకర్ (కాంగ్రెస్) డిప్యూటీ మేయర్ గా చల్లా రమ్య (కాంగ్రెస్) బెల్లంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ గా దావ స్వాతి (కాంగ్రెస్) వైస్ చైర్మన్ గా రాగం శెట్టి సత్యనారాయణ (కాంగ్రెస్), చెన్నూర్ మున్సిపాలిటీ చైర్మన్ గా పెద్దింటి పద్మ (కాంగ్రెస్) వైస్ చైర్మన్ గా నాయకపు వినయ్ (కాంగ్రెస్)లక్షెట్టిపేట మున్సిపాలిటీచైర్మన్ గా దొంత అంజలి (కాంగ్రెస్) వైస్ చైర్మన్ గా మోతుకూరి బి రాజేశ్వరి (కాంగ్రెస్) మిగతా విషయాలు తెలియవలసి ఉంది.



